క్లుప్తంగా

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ అర్బన్: నగరంలో అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం కలెక్టర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా నూతన భవనం నిర్మాణం చేపట్టి అడ్మిషన్లు చేపడుతున్నట్లు తెలిపారు. వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

డీఈవోకు ఫిర్యాదు

అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీపీయూఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా డీఈవో అశోక్, ఎంఈవో సాయిరెడ్డికి ఫిర్యాదు చేశారు. అనుమతి లేకుండా ప్రచారం చేపడుతూ అడ్మిషన్లు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి


అశోక్‌గౌడ్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

ఖలీల్‌వాడి: న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ పీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనను నిజామాబాద్, బోధన్ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ దయాకర్‌గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

బాల్ భవన్ నూతన ఇన్‌చార్జిగా ఉమాబాల



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని బాల్ భవన్ నూతన ఇన్‌చార్జిగా ఉమాబాల గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఉన్న ప్రభాకర్ ఉద్యోగర విరమణ పొందడంతో ఉమాబాలను నియమించారు. బాల్‌భవన్ కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి


మాట్లాడుతున్న సుప్రియ

డిచ్‌పల్లి: అన్ని రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ డిమాండ్ చేశారు. గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని పీవోడబ్ల్యూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అందాల పోటీల పేరుతో మహిళలను అసభ్యకరంగా, కించపరిచే విధంగా చూపిస్తున్నారని ఆరోపించారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు శాంత, శోభ, సుమలత, హేమలత, గంగనర్సు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ


పాఠశాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

సిరికొండ: మండలంలోని చిన్న వాల్గోట్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తహసీల్దార్ రవీందర్‌రావు గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని, రికార్డులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సాలూర స్కూల్‌లో సైన్స్ ఫేర్

బోధన్: సాలూర జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సైన్స్ ఫేర్ నిర్వహించారు. సైన్స్ అంశాలకు సంబంధించి వివిధ శాస్త్ర ప్రదర్శనలు రూపొందించి ఆవిష్కరించారు. ఎంఈవో రాజీ మంజూష సైన్స్ ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శనలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర సంతోష్‌యాదవ్, జ్యోత్స్న, విజయలక్ష్మి, శోభారాణి, స్వామి, లక్ష్మి, విజయ్ కుమార్, సంగీతరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో బీజేపీదే అధికారం

- పార్టీ కార్యకర్తల కృషితోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి

నిజామాబాద్ సిటీ/ డిచ్‌పల్లి/ సిరికొండ: రాబోయే రోజుల్లో బీజేపీ తప్పకుండా అధికారం సాధిస్తుందని అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు డిచ్‌పల్లి, సిరికొండ మండలాల్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం అందుకు నిదర్శనమని అన్నారు. ప్రజల్లో బీజేపీకి విపరీతమైన ఆదరణ పెరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని ఆరోపించారు. రూరల్ నియోజకవర్గంలోని జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌లో 30 ఎకరాల ప్రభుత్వ స్థలంలో నవోదయ విద్యాలయానికి ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రతిపాదిస్తే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దాన్ని క్యాన్సల్ చేయించి బోధన్ సమీపంలోని నిజాం చక్కెర కర్మాగారానికి సంబంధించిన వివాదాస్పద ఎనిమిది ఎకరాల భూమిని చూయించారని తెలిపారు. దీనివల్ల నవోదయ విద్యాలయం మంజూరు పెండింగ్‌లో పడిందన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కమిషన్లు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. రూరల్ నియోజకవర్గానికి నవోదయ రాకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు స్రవంతిరెడ్డి, న్యాలం నర్సయ్య, పోతనకర్ లక్ష్మీనారాయణ, శంకర్, పద్మారెడ్డి, బద్దం కిషన్, విజయ్, ఆనందరావు, ఇప్పకాయల కిశోర్, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. డిచ్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, చంద్రకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. సిరికొండలో పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, నక్క రాజేశ్వర్, రంజిత్ రెడ్డి, మహేందర్, నవీన్, గోవింద్ పాల్గొన్నారు.

ఒంటరి మహిళల కోసం ప్రత్యేక చట్టాలు తేవాలి


మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత

నిజామాబాద్ సిటీ: ఒంటరి మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తేవాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'బహుజన శ్రామిక మహిళలు' అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1909లో అమెరికాలోని న్యూయార్క్‌లో సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో సమాన పనికి సమాన వేతనం, పని గంటల తగ్గింపు, మహిళలకు ఓటు హక్కు తదితర అంశాలపై 15 వేల మంది శ్రామిక మహిళలు తొలిసారి గళం విప్పిన రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుతున్నామని అన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి జ్యోతిబా పూలే వర్ధంతిని బహుజన శ్రామిక దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళల హక్కుల కోసం బీఎల్‌పీ పోరాడుతుందన్నారు. వక్తలు తూర్పు విమల, ప్రొఫెసర్ ప్రతిమారాజ్, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్సై పుష్ప ప్రసంగించారు. సదస్సులో జి ఆర్ సుజాత, జ్యోత్స్న, వర్ని రాజయ్య, ప్రమీల, స్వాతి, పద్మిని, పోసాని, మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు


డిచ్‌పల్లిలో నినాదాలు చేస్తున్న నాయకులు


జిల్లా కోర్టులో స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ లీగల్ సెల్ నాయకులు


ధర్పల్లిలో..

సాక్షి నెట్‌వర్క్: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమరయ్య గెలుపొందడంతో బీజేపీ, పార్టీ అనుబంధ నాయకులు సంబరాలు నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బీజేపీ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు చేపట్టారు. ఒకొరికొకరు స్వీట్లు తినిపించుకుని హర్షం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు ఓటుతో బుద్ధి చెప్పారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి ఆదరణ పెరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీ అధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని నాయకులు అన్నారు.


ఇందల్వాయిలో..


సిరికొండలో..

గుంతలో పడిన ఆవు


గుంతలో పడిన ఆవును బయటకు తీస్తున్న గోరక్షక్ సభ్యులు


ఎల్లమ్మగుట్ట కమాన్ వద్ద గుంతలో ఆవు

నిజామాబాద్ రూరల్: నగరంలోని ఎల్లమ్మగుట్ట కమాన్ వద్ద బీఎస్ఎన్ఎల్ కనెక్షన్ కోసం తవ్విన గుంతల్లో గురువారం ఓ ఆవు పడిపోయింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా గోరక్షక్ సభ్యుడు ధాత్రిక రమేశ్ ఘటన స్థలానికి చేరుకున్నాడు. స్థానికుల సాయంతో గుంతలో పడిన ఆవును బయటకు తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుంతలు తవ్వుతున్న అధికారులు పనులు ముగిసిన వెంటనే వాటిని పూడ్చివేయాలని అధికారులను కోరారు.

నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి

- అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్

పెర్కిట్: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు పనులను త్వరగా ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలుకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి గ్రామాన్ని అడిషనల్ కలెక్టర్ గురువారం సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 97 మంది లబ్దిదారులను గుర్తించగా పదిమంది నిర్మాణాలు చేపట్టడానికి ముందుకు వచ్చారు. మార్క్ అవుట్ చేసిన ఆయా నిర్మాణ స్థలాలను పరిశీలించారు. లబ్దిదారులు నిర్మాణాలను త్వరగా ప్రారంభిస్తే ప్రభుత్వం నుంచి దశలవారిగా నిధులు మంజూరవుతాయన్నారు. ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి నవీన్ కుమార్, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ పరిశీలన

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని 25శాతం రాయితీ పొందాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రాజు, టీపీవో ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ అంకిత్ మున్సిపల్ కమిషనర్ రాజుకు సూచించారు. పట్టణంలోని ఒకటవ వార్డును సందర్శించి, అక్కడి నీటి సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తాగునీటి సమస్య కలుగకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీ ఉంటే మరమ్మతులు చేయించాలని అన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న అర్చకులు

నిజామాబాద్‌రూరల్: మండలంలోని అశోక్‌ఫారం గ్రామంలో ఉన్న శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి 5వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. అర్చకులు ఉదయం సుప్రభాతసేవ, ధ్వజకుంభ ఆరాధన, శాంతిహోమం, మహాపూర్ణాహుతి, ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిఘటన పోరాటయోధుడు రాయల

నిజామాబాద్ సిటీ/ డిచ్‌పల్లి/ ధర్పల్లి: ప్రతిఘటన పోరాటయోధుడు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాశ్ చంద్రబోస్ రైతు కూలీలు, శ్రామికులు, బలహీన వర్గాల కోసం పోరాటాలు చేశారని పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్‌భవన్‌లో రాయల వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 9న ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించే రాయల వర్ధంతి సభకు ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ దాసు, నీలం సాయిబాబా, వేల్పూర్ భూమయ్య, దేశెట్టి సాయిరెడ్డి, శివకుమార్, జి రమేశ్, గంగాధర్ పాల్గొన్నారు. రాయల సుభాశ్ చంద్రబోస్ 9వ వర్ధంతిని జయప్రదం చేయాలని డివిజన్ సహాయ కార్యదర్శి సాయాగౌడ్ కోరారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో రాయల వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మురళి, అశోక్, మోహన్, గంగాధర్, రాజేశ్వర్, నర్సయ్య, బాబు, సుమన్ పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో రాయల వర్ధంతి సభ పోస్టర్లను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేశ్ ఆవిష్కరించారు. నాయకులు ఆశన్న, విలాస్, రాంచందర్, కృష్ణ, సుమన్, సాయవ్వ, లక్ష్మి పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మూర్ : ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఫిజియోథెరపిస్ట్ అరుణ సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. శిబిరంలో రిసోర్స్‌పర్సన్‌లు కిషన్, సురేశ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలేఖ్య, ఆపరేట ర్ రఘు, మెసెంజర్ రవి, సీజీవీ లావణ్య పాల్గొన్నారు.

ఆస్పత్రికి వైద్య పరికరాల అందజేత

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో గురువారం సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య పరికరాలను ఆస్పత్రికి అందించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు. ఆస్పత్రికి సుమారు రూ. 15 లక్షలు విలువ చేసే వైద్య పరికరాలను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ పరికరాలు అత్యవసర చికిత్సలకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.
కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పుష్పానంద్, నూర్, అమృతంరెడ్డి, అజయ్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు


ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పోచారం

రుద్రూర్: ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పోతంగల్ మండలం దోమలెడ్గిలో నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి సహిత విఠలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. అఖండ హరినామ సప్తాహం ఏర్పాటు చేశారు. కార్యక్రమాలకు ఎమ్మెల్యే పోచారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాందేవ్ మహరాజ్, హన్మంతు, పుప్పాల శంకర్, శంకర్ పటేల్, గంట్ల విఠల్, దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే జిల్లా అభివృద్ధి


జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయారెడ్డి

- ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయారెడ్డి

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ హయాంలోనే జిల్లా అభివృద్ధి చెందిందని, జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను జక్రాన్‌పల్లి మండలంలోనే ఏర్పాటు చేయిస్తామని ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయారెడ్డి అన్నారు. గురువారం జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జక్రాన్‌పల్లికి మంజూరైన నవోదయ పాఠశాలను మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి బోధన్‌కు తరలించకపోతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులచారి చేస్తున్న ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమన్నారు. ప్రజలు అపోహలను నమ్మవద్దని సూచించారు. నవోదయ పాఠశాల ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జక్రాన్‌పల్లికి నవోదయ పాఠశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, వసంతరావు, నర్సారెడ్డి, గంగారెడ్డి, కిషన్ నాయక్, వినోద్, జితేందర్ నాయక్, అక్బర్ ఖాన్, రాజు పాల్గొన్నారు.

ఎంపీ ఆరోపణలు అవాస్తవం

నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన చేసిన ఆరోపణలు అవాస్తవమని లేదని ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి వేణురాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జిల్లా అభివృద్ధి చెందిందని అన్నారు. జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డిలను విమర్శించడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు నరందీప్, కిరణ్‌రెడ్డి, శివ, సాయికిరణ్, హరీశ్, నరందీప్, సందీప్, కౌశిక్, అభిలాశ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని మరిచి మాట్లాడొద్దు

జిల్లా అభివృద్ధికి కృషిచేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిపై బీజేపీ నాయకులు స్థాయిని మరిచి మాట్లాడడం సరైందని కాదని సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు వైసాక్షి సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఆకుల వెంకటేశ్, అప్సర్, శీలమంతుల రాజు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న వేణురాజ్


మాట్లాడుతున్న సేవాదల్ సంతోష్

'నవోదయను అడ్డుకోవడం సరికాదు'


జక్రాన్‌పల్లిలో సుదర్శన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


రూరల్ మండలం తిర్మన్‌పల్లిలో..

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి/ నిజామాబాద్‌రూరల్: మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రూరల్ నియోజకవర్గంలో నవోదయ విద్యాలయాన్ని రాకుండా అడ్డుకోవడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అన్నారు. నవోదయ విద్యాలయాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం ధర్పల్లి మండల కేంద్రంలో పార్టీ నాయకులు దహనం చేశారు. విద్యపై రాజకీయం చేయడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాదాస్, కర్క గంగారెడ్డి, మహేశ్, రాజమల్లు, వెంకన్న, బాల్ రెడ్డి, రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బోధన్ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. నవోదయను జక్రాన్‌పల్లి మండలంలో కాకుండా వేరే చోటికి తరలిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కన్నెపల్లి ప్రసాద్, రాజారెడ్డి, కార్తీక్, గంగారెడ్డి, అశోక్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లిలో బోధన్ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. నాయకులు పద్మారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,000	వెండి(కిలో)	1,01,500
22 క్యారెట్స్	81,400		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-11.00.4.40.10.20 ఛావా(హిందీ)-1.45, 7.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30 నారి(తెలుగు)-4.40 రా రాజా(తెలుగు)-10.30
స్క్రీన్-3	జగేల్(తెలుగు)-11.00 కింగ్స్టన్(తెలుగు)-1.30, 7.30 రిటర్న్ ఆఫ్ డ్రాగన్(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00 కింగ్స్టన్(తెలుగు)-1.20, 7.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15 ఛావా(హిందీ)-1.30, 10.50 సివంగి(తెలుగు)-4.50 ఛావా(తెలుగు)-7.30
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25 ఛావా(తెలుగు)-1.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50 కింగ్స్టన్(తెలుగు)-10.45
స్క్రీన్-4	నారి(తెలుగు)-10.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10 కోపమా(తెలుగు)-1.30 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(తెలుగు)-4.05, 10.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20

లలితామహల్	సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్
విజయ్	ఛావా (తెలుగు)